నమస్తే తెలంగాణ

నిపుణ

Guide to Excellence

nipuna

Every Wednesday Free Suppliment

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

10 జూలై 2024

పేజీలు 8





నమస్తే మిత్రమా!

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి

96725 33434

మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986


**ఎవర్‌గ్రీన్ కెరీర్‌లో 'లా' ప్రొఫెషన్ ఒకటి. కొన్నేండ్లుగా ఈ రంగంపై విద్యార్థులే కాకుండా వివిధ రకాల ప్రొఫెషనల్స్ అంటే ఇంజినీరింగ్, మెడిసిన్, పోలీస్, బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్ రంగాల్లోని నిపుణులు కూడా లా కోర్సులు చేస్తున్నారు. దీంతోపాటు న్యాయవిద్యను అభ్యసించినవారికి ఉద్యోగావకాశాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కార్పొరేట్ (ఎంఎన్‌సీలు) రంగం కూడా వీరికి భారీ వేతనాలతో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నాయి. దీంతో ఈ రంగంపై క్రేజ్ మరింత పెరిగింది. దేశంలో న్యాయవిద్యకు పేరుగాంచిన నేషనల్ లా యూనివర్సిటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) ప్రకటన విడుదలైంది. ఆ వివరాలు సంక్షిప్తంగా...**

# క్లాట్-2025



### ఎన్‌ఎల్‌యూ

- న్యాయ విద్యలో ప్రమాణాలు మరింతగా పెంచడానికి మొట్టమొదట 1987లో బెంగళూరులో ఎన్‌ఎల్‌యూను ప్రారంభించారు. 1998లో హైదరాబాద్‌లో నల్సార్‌ను ఏర్పాటు చేశారు. తర్వాత ఒక్కొక్కటిగా ప్రస్తుతం 24 ఎన్‌ఎల్‌యూలను ప్రారంభించారు. ఇంజినీరింగ్‌కు ఐఐటీ, మేనేజ్‌మెంట్‌కు ఐఐఎంలను ప్రారంభించినట్లు.. న్యాయ విద్యకు ఎన్‌ఎల్‌యూలను ఏర్పాటు చేశారు. ఎన్‌ఎల్‌యూల్లో ప్రవేశాలను కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్) ద్వారా చేపడుతారు.
- మొట్టమొదటి క్లాట్ ఎగ్జామ్‌ను 2008లో నిర్వహించారు. మధ్యలో అనేక మార్పులు చేర్పులు జరిగిన తర్వాత 2018 నుంచి ఆఫ్‌లైన్ విధానంలో పరీక్షను నిర్వహిస్తున్నారు. దీనికోసం ఎన్‌ఎల్‌యూ కన్సార్టియాన్ని ఏర్పాటు చేశారు.

### క్లాట్

- దేశంలోని 24 నేషనల్ లా యూనివర్సిటీలతోపాటు పలు ఇతర సంస్థల్లో యూజీ, పీజీ లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (క్లాట్).

### అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు (ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ లా డిగ్రీ)

**అర్హతలు**

- ఇంటర్ లేదా 10+2 కనీసం 45 శాతం మార్కులతో ఉత్తీర్ణత. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అయితే కనీసం 40 శాతం మార్కులతో ఉత్తీర్ణలై ఉండాలి.
- గరిష్ఠ వయోపరిమితి లేదు.
- మార్చి/ఏప్రిల్‌లో 2025లో పరీక్ష రాయనున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

**పరీక్ష విధానం**

- పరీక్ష 120 మార్కులకు నిర్వహిస్తారు.
- పరీక్ష కాలవ్యవధి రెండు గంటలు
- మొత్తం ప్రశ్నల సంఖ్య 120
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు ప్రశ్నకు 0.25 మార్కులు కోత విధిస్తారు
- పరీక్షలో ఇంగ్లిష్ లాంగ్వేజ్, కరెంట్ అఫైర్స్, జీకే, లీగల్ రీజనింగ్, లాజికల్ రీజనింగ్, క్వాంటిటేటివ్ టెక్నిక్స్ నుంచి ప్రశ్నలు ఇస్తారు.

**నోట్:** ఇది క్లాట్-2024 పరీక్ష విధానం ప్రకారం.

### పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులు (ఏడాది ఎల్‌ఎల్‌ఎం)

- ఎల్‌ఎల్‌బీ డిగ్రీ లేదా తత్సమాన కోర్సులో కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత. 2025, మార్చి/ఏప్రిల్‌లో ఫైనల్ ఇయర్ పరీక్షలు రాసేవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- గరిష్ఠ వయోపరిమితి లేదు.

**పరీక్ష విధానం:** 120 ప్రశ్నలు- 120 మార్కులు.

- పరీక్ష కాలవ్యవధి రెండు గంటలు.
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు 0.25 మార్కులు కోత విధిస్తారు.

### ముఖ్యతేదీలు

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో జూలై 15 నుంచి ప్రారంభం
- **చివరితేదీ:** అక్టోబర్ 15
- **క్లాట్-2025 పరీక్షతేదీ:** 2024, డిసెంబర్ 1
- **వెబ్‌సైట్:** https://consortiumofnlus.ac.in/clat-2025


కేశవపంతుల వేంకటేశ్వరశర్మ


| ఎన్‌ఎల్‌యూ | ప్రదేశం | ఎన్‌ఎల్‌యూ | ప్రదేశం | ఎన్‌ఎల్‌యూ | ప్రదేశం |
|---|---|---|---|---|---|
| ఎన్‌ఎల్‌ఎస్‌ఐయూ | బెంగళూరు | ఆర్‌జీఎన్‌యూఎల్ | పంజాబ్ | ఎంఎన్‌ఎల్‌యూ | ముంబై |
| నల్సార్ | హైదరాబాద్ | సీఎన్‌ఎల్‌యూ | పట్నా | ఎంఎన్‌ఎల్‌యూ | నాగ్‌పూర్ |
| ఎన్‌ఎల్‌ఐయూ | భోపాల్ | ఎన్‌యూఏఎల్‌ఎస్ | కొచ్చి | ఎంఎన్‌ఎల్‌యూ | ఔరంగాబాద్ |
| డబ్ల్యూఎన్‌యూజేఎస్ | కోల్‌కతా | ఎన్‌ఎల్‌యూవో | ఒడిశా | హెచ్‌పీఎన్‌ఎల్‌యూ | సిమ్లా |
| ఎన్‌ఎల్‌యూ | జోధ్‌పూర్ | ఎన్‌యూఎస్‌ఆర్‌ఎల్ | రాంచీ | డీఎన్‌ఎల్‌యూ | జబల్‌పూర్ |
| హెచ్‌ఎన్‌ఎల్‌యూ | రాయ్‌పూర్ | ఎన్‌ఎల్‌యూజేఏ | అసోం | డీబీఆర్‌ఏఎన్‌ఎల్‌యూ | హర్యానా, |
| జీఎన్‌ఎల్‌యూ | గాంధీనగర్ | డీఎస్‌ఎన్‌ఎల్‌యూ | విశాఖపట్నం | ఎన్‌ఎల్‌యూటీ | అగర్తలా, |
| ఆర్‌ఎంఎల్‌ఎన్‌ఎల్‌యూ | లక్నో | టీఎన్‌ఎన్‌ఎల్‌యూ | తిరుచిరాపల్లి | జీఎన్‌ఎల్‌యూ | సిల్వస్సా |